మంత్రి దామోదరకు ఆహ్వానం

మంత్రి దామోదరకు ఆహ్వానాన్ని అందజేస్తున్న అయ్యప్ప భక్తుల బృందం

సంగారెడ్డి, మార్చి 21: అయ్యప్ప ఆలయ పునఃప్రతిష్ఠాపన వేడుకలకు హాజరుకావాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను అయ్యప్ప భక్తులు ఆహ్వానించారు. గురువారం పట్టణంలోని మంత్రి నివాసంలో అయ్యప్ప భక్తులు కలిసి బైపాస్ రోడ్డులోని అయ్యప్ప ఆలయ పునఃప్రతిష్ఠాపనలో పాల్గొని భగవంతుడి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈనెల 24 నుంచి 28వ తేదీ వరకు జరగనున్న వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ, భక్తులు ఏర్పాట్లు చేశామని తెలిపారు. మంత్రిని ఆహ్వానించిన వారిలో శ్రీశైలం, లక్ష్మణ్‌గౌడ్, సాగర్, అరుణ్, ప్రసాద్, వీరకుమార్ ఉన్నారు.

కుష్ఠు వ్యాధి నిర్మూలనకు సహకరించాలి

న్యాల్‌కల్, మార్చి 21: కుష్ఠువ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ సహకరించాలని మిర్జాపూర్(బి) ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి నృపేన్‌చక్రవర్తి అన్నారు. గురువారం మండలంలోని మెటల్‌కుంట గ్రామంలో కుష్ఠు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కోసం ఇంటింటి సర్వేలో భాగంగా వైద్యసిబ్బంది శరీరంపై మొద్దుబారిన మచ్చలు ఉన్నాయా..? కాళ్లు, చేతులు తిమ్మిర్లున్నాయా..? వంటివి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షణాలను ఎంతగా గుర్తిస్తే నివారణ అంత సులువతుందన్నారు. వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వమే ఉచితంగా వైద్య అందిస్తుందన్నారు. ఇంటికి వచ్చి సర్వే చేసే వైద్యసిబ్బంది, ఆశ వర్కర్లకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది శ్యామల, మల్లికార్జున్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

చైర్‌పర్సన్‌కు సన్మానం

సదాశివపేట, మార్చి 21: మున్సిపల్ చైర్‌పర్సన్ అపర్ణాశివరాజ్ పాటిల్‌ను వీరశైవ చౌకిమఠం సమాజం సభ్యులు సన్మానించారు. గురువారం చైర్‌పర్సన్ దంపతులను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీరశైవ సమాజం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వీరశైవ సమాజం గౌరవాధ్యక్షుడు బొడగామ శ్రీశైలం, చౌకిమఠం అధ్యక్షుడు చీల మల్లన్న, కోశాధికారి పులిమామిడి వీరేశం, ఉల్లిగడ్డల నాగన్న, అంజయ్య, వీరప్ప, రవి, ఈశ్వర్, నాగిశెట్టి, ఉల్లిగడ్డల శివకుమార్, మల్లయ్య స్వామి, చందుస్వామి, రాచన్నస్వామి, మహేశ్‌స్వామి, సంగమేశ్వర్, రాజు పాల్గొన్నారు.

వేతనాలు ఇప్పించాలని వినతి

వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

కోహీర్, మార్చి 21: వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నామని, ఫిబ్రవరికి చెందిన వేతనాలను మంజూరు చేయించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం జహీరాబాద్ ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ శ్రీధర్‌కు కాంట్రాక్టు కార్మికులు వినతిపత్రం అందజేశారు. వేతనాలు చెల్లించి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ కార్యదర్శి మహిపాల్, బండి సుధాకర్, పవన్, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాల పదార్థాల ప్రదర్శనతో అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

న్యాల్‌కల్, మార్చి 21: చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అత్నూర్ గ్రామ అంగన్‌వాడీ టీచర్ అనురాధ అన్నారు. గురువారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలతో చేసిన పదార్థాలను ప్రదర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలతో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషక పదార్థాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, గర్భిణులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

కోహీర్, మార్చి 21: పట్టణంలోని లాల కుంట అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారంపై గర్భిణులకు అవగాహన కల్పించారు. ఆహారంలో ప్రతిరోజూ ఆకు కూరలు, గుడ్డు, పాలు, చిరుధాన్యాలు ఉండే లా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీవో తులసీబాయి, సూపర్‌వైజర్లు అంజమ్మ, తులసి, సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి

మునిపల్లి, మార్చి 21: పౌష్టికాహారంతోనే తల్లులు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని సీడీపీవో రేణుక అన్నారు. గురువారం మునిపల్లి లోని రైతు వేదికలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ పోషక విలువలు అధికంగా ఉన్న చిరుధాన్యాలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. మూడేండ్లు నిండిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. అనంతరం చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో మునిపల్లి ఎంపీడీవో హరినందన్‌రావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు నాగమణి, శైలజ, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు పాల్గొన్నారు.

చెరువులో గుర్రపు డెక్క తొలిగింపు

సంగారెడ్డి, మార్చి 21: పట్టణంలోని మహబూబ్‌సాగర్ చెరువులో గుర్రపుడెక్కను మత్స్య సహకార సంఘం నాయకులు తొలిగిస్తున్నారు. గురువారం చెరువులో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలిగిస్తే మత్స్యకారులకు ఉపాధి దొరుకుతుందనే ఆలోచనతో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి దృష్టికి తీసుకుపోగా హెచ్ఎండీఏ అధికారులతో మాట్లాడి గుర్రపు డెక్కను తొలిగించే యంత్రాన్ని హైదరాబాద్ నుంచి తెప్పించారు. చెరువులో గుర్రపుడెక్కను తొలిగించే ప్రక్రియ రెండు నెలల పాటు కొనసాగుతుందని పట్టణ మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు నగేశ్ తెలిపారు.

ఓఆర్ఆర్‌పై రోడ్డు ప్రమాదం

ఒకరి మృతి, ముగ్గురికి గాయాలు

పటాన్‌చెరు, మార్చి 21: ఔటర్ రింగురోడ్డుపై కారును వెనుకనుంచి లారీ ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందగా, ముగ్గురికి గాయాలైన ఘటన బీడీఎల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వనస్థలిపురం నుంచి సదాశివపేటకు కారులో నలుగురు బయలుదేరారు. పటాన్‌చెరు మండలం పాటి గ్రామ పరిధిలోని ఓఆర్ఆర్‌పై కారు చేరగానే వెనుకనుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న గిరి(50) అక్కడికక్కడే మృతి చెందాడు. శ్యాంసుందర్ గౌడ్, దత్తాత్రేయ, సుధాకర్‌లకు తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన వారిని యశోద దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో పకడ్బందీ తనిఖీలు

- కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు
- మద్యం, నగదు, ఇతర విలువైన వస్తువులు తరలించకుండా చర్యలు
- పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలతో ముమ్మరంగా తనిఖీలు
- కర్ణాటక పోలీసులతో అంతర్రాష్ట్ర సరిహద్దు మైత్రి సమావేశాలు

హుస్సేల్లి శివారులోని తెలంగాణ-కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసుల అధికారులు, సిబ్బంది

న్యాల్‌కల్, మార్చి 21: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యలో భాగంగా మద్యం, డబ్బు ఇతర విలువైన వస్తువులు, సామగ్రి అక్రమంగా తరలించకుండా అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. సంగారెడ్డి జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తెలంగాణ-కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లోని ప్రధాన రోడ్డు మార్గాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి పోలీసు, ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. జహీరాబాద్, మొగుడంపల్లి, కోహీర్, న్యాల్‌కల్ మండలాల పరిధిలో కర్ణాటక సరిహద్దు ప్రాంతాలైన గుల్బర్గా, బీదర్, ఉద్గీర్, చించోలి తాలూకాలున్నాయి. అయి తే తెలంగాణ- కర్ణాటక సరిహద్దు ప్రాంతంలోని 65వ జాతీయ రహదారిపై చిరాగ్‌పల్లి-మడ్గి, మొగుడంపల్లి మండలం గౌసాబాద్ తండా, న్యాల్‌కల్ మండలం లోని హుస్సేల్లి, కోహీర్ మండలం మనియర్‌పల్లి, సిద్దాపూర్ తండా సరిహద్దు ప్రాంతంలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోలీసు అధికారులు, సీఆర్‌పీఎఫ్ బలగాలతో ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనులకు తావులేకుండా లోక్‌సభ ఎన్నికల సందర్భంగా జహీరాబాద్‌లో ఎక్సైజ్, పోలీసు శాఖ కర్ణాటక పోలీసులు అధికారులతో అంతర్రాష్ట్ర సరిహద్దు మైత్రి సమావేశాలు నిర్వహిస్తూ అక్రమంగా డబ్బు, మద్యం తలించకుండా చర్యలు తీసుకుంటున్నారు. కర్ణాటక ప్రాంతాల నుంచి తెలంగాణలోని వస్తున్న ప్రతి వాహనాన్ని చెక్‌పోస్టు వద్ద పోలీసులు, ఎక్సైజ్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో నిరంతరం తనిఖీలు చేస్తున్నారు. ఆయా ప్రాం తాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో జహీరాబాద్ డీఎస్పీ రా మ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జహీరాబాద్, జహీరాబాద్ రూరల్ సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బంది షిఫ్టుల వారీగా విధులు నిర్వహిస్తున్నారు.

అక్రమంగా మద్యం, నగదు తరలించకుండా చర్యలు

ఎన్నికల సందర్భంగా అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లోని చెక్‌పోస్టు నుంచి అక్రమంగా మద్యం, నగదు, విలువైన వస్తువులు తరలించకుండా ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నాం. కర్ణాటక నుంచి తెలంగాణలోకి వచ్చే ప్రతి వాహనాన్ని కుణ్ణంగా తనిఖీలు చేస్తున్నాం. జహీరాబాద్ రూరల్ సర్కిల్ పరిధిలోని చెక్‌పోస్టుల వద్ద షిఫ్టుల వారీగా పోలీసులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. అక్రమంగా నగదు, వెండి, బంగారం అభరణాలు పెద్దమొత్తంలో ఉంటే స్వాధీనం చేసుకుంటాం. ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

- నయీమొద్దీన్, జహీరాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్

తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి

- తాగునీటి పరిష్కారం కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 21: ఎండాకాలంలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటడంతో వచ్చే రెండు నెలల్లో తాగునీటి సమస్య ఏర్పడే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఏర్పడే తాగునీటి సమస్య పరిష్కారం కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. 08455-276155కు ఫోన్ చేసి తాగునీటి సమస్యలను తెలియజేయాలని, వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధిహామీ పని జరిగే ప్రదేశాల్లో తాగునీటి సౌకర్యంతో నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. కూలీలకు వడదెబ్బ తగిలితే ప్రథమ చికిత్స చేసి వెంటనే దగ్గరలోని పీహెచ్‌సీకి తరలించాలన్నారు. వృద్ధులు, పిల్లలు పగటి పూట బయటకు రావద్దన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడకుండా ప్రజల కోసం చలివేంద్రాలు, మూగ జీవాలకు తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలకు షెడ్లను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలు, అడవుల్లో చెట్లను నరికి నిప్పుపెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మిషన్ భగీరథ ఎస్ఈ రఘువీర్, జెడ్పీ సీఈవో జానకిరెడ్డి, డీఆర్డీవో జ్యోతి, డీపీవో సాయిబాబా,అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి

వేసవిలో ఇబ్బందులు రాకుండా చూడాలి

కోహీర్, మార్చి 21: వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా పటిష్ట మైన చర్యలు తీసుకోవాలని జహీరాబాద్ వైస్ఎంపీపీ రాములు అధికారులను కోరారు. గురువారం పట్టణంలోని ఎంపీపీ సమావేశ మందిరంలో వైస్ఎంపీపీ రాములు అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నదన్నారు. విద్యుత్ వినిమోగం అధికం అవుతున్నందున సరఫరాలో ఆటంకం రాకుండా చూడాలన్నారు. మురుగు కాల్వలను సకాలంలో శుభ్రం చేయాలన్నారు. ఎంపీటీసీలు అధికారుల దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో మహేందర్‌రెడ్డి, అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి సాధించాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 21: విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకోవాలని తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ అన్నారు. గురువారం కళాశాల టీఎస్‌కేసీ, నాంది ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజులపాటు 'మహిళలకు ఉద్యోగ నైపుణ్యాభివృద్ధి శిక్షణ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహీంద్ర ఫ్రైడ్ క్లాస్ రూమ్ ద్వారా 71 మంది విద్యార్థినులకు ఉచిత శిక్షణ అందించి విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్, అర్థశాస్త్రం విభాగాల ఆధ్వర్యంలో మహిళ భద్రత-పౌష్టికాహారంపై అవగాహన నిర్వహించారు. డాక్టర్ శశికర్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఉన్నతమైనదని పేర్కొన్నారు. డాక్టర్ గాయత్రీ మాట్లాడుతూ మహిళలకు పౌష్టికాహారం అందించడం ద్వారా తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉండి ఆరోగ్య సమాజ నిర్మితమవుతుందన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కరుణకుమారి, కమ్యూనిటీ ఆర్గనైజర్ అరుంధతి, ఉదయశ్రీ, కళాశాల వైస్ ప్రిన్సిపాళ్లు ప్రవీణ, వెంకటేశం, ఐక్యూఏసీ, టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ విశ్వేశ్వర శర్మ, మెంటర్ వెంకటరమణ, శిక్షకుడు మహిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ పద్మజ, శివదీప్తి పాల్గొన్నారు.

సబ్బండవర్గాల సంక్షేమానికి మోదీ కృషి

సమావేశంలో మాట్లాడుతున్న జహీరాబాద్ బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్

చౌటకూర్, మార్చి 21: జహీరాబాద్ పార్లమెంటు స్థానాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి బహుమతిగా ఇవ్వాలని, అందుకనుగుణంగా కార్యకర్తలు పనిచేయాలని జహీరాబాద్ బీజేపీ అభ్యర్థి బీబీపాటిల్ అన్నారు. గురువారం చౌటకూర్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పదేండ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. గ్రామస్థాయిలో కార్యకర్తలతోపాటు బూత్‌స్థాయి కార్యకర్తలే అత్యంత కీలకమని ఎన్నికల్లో క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. మోదీ గొప్పతనాన్ని తెలియజేస్తూ, ప్రభుత్వ పథకాలను కూడా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ప్రభాకర్‌గౌడ్, ప్రవీణ్, పండరి, ప్రవీణ్‌రెడ్డి, రాకేశ్, సాయి, వెంకట్, శ్రీనివాస్, పుట్టి మోహన్, అనిల్, మహదేవ్ పాల్గొన్నారు.

పరిశ్రమలో మొక్కలు నాటిన రాములు

బీరు పరిశ్రమలో మొక్కలు నాటుతున్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు

చౌటకూర్, మార్చి 21: శివంపేట శివారులోని చార్మినార్ బీరు పరిశ్రమలో సీఐటీయూ సిల్వర్‌జూబ్లీ వారోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. పరిశ్రమలో సీఐటీయూ యూనియన్ స్థాపించి 25 ఏండ్లు పూర్తయిన సందర్భంగా యూనియన్ అధ్వర్యంలో మూడు రోజులుగా పరిశ్రమలో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. పరిశ్రమలో రక్తదాన శిబిరం, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి మల్లు స్వరాజ్యం వర్ధంతిని నిర్వహించారు. గురువారం సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు ముఖ్యఅతిథిగా హాజరై పరిశ్రమ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బీరం మల్లేశం, ఉపాధ్యక్షుడు బాగారెడ్డి, ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రసన్న రావు, ఆఫీస్ బేరర్స్ నాగభూషణం, సత్యనారాయణ, మల్లారెడ్డి, చంద్రయ్య, దేవరాజ్, కమిటీ సభ్యులు యాదగిరి, విఠల్, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, ప్రభాకర్, విజయరాజు, విష్ణువర్ధన్‌గౌడ్, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూములను కాపాడండి

గుమ్మడిదల, మార్చి 21: ఆలయ భూము లు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని ఆలయ ట్రస్టీ రామన్నచార్యులు కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ గుమ్మడిదలలోని కల్యాణరామచంద్రస్వామి ఆలయానికి చెందిన 16,17 సర్వే నంబర్‌లోని ఆలయభూములు గుమ్మడిదల-మంబాపూర్ జాతీయ రహదారికి పక్కనే ఉండడంతో కొంతమంది ఆలయ భూములపై కన్నేశారన్నారు. రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో గురువారం ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాంబాబు భూములను పరిశీలించారు. ఆ భూముల్లో ఏర్పాటు చేసిన దుకాణాలను తొలిగించాలని హెచ్చరించారు. నాలుగేండ్ల నుంచి అధికారులకు హద్దులు చూపించాలని కోరుతున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

రంగోత్సవంలో విద్యార్థుల ప్రతిభ

రంగోత్సవంలో ప్రతిభ చాటిన విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

సిర్గాపూర్, మార్చి 21: మండలంలోని నల్లవాగు సాంఘిక గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు రంగోత్సవంలో ప్రతిభను కనబర్చారు. ఫిబ్రవరిలో ఆన్‌లైన్‌లో రంగోత్సవం పోటీలు జరిగాయి. పోటీల్లో గురుకులానికి చెందిన 14 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభను చాటారు. టెన్త్ విద్యార్థి అర్జున్ అంతర్జాతీయస్థాయి రంగోత్సవం పోటీల్లో రెండో బహుమతితోపాటు ప్రఖ్యాత హుస్సేన్ అవార్డును కూడా దక్కించుకున్నాడని ప్రిన్సిపాల్ పాండు గురువారం తెలిపారు. మిగతా 13 మంది విద్యార్థుల్లో నలుగురికి అంతర్జాతీయ అవార్డు, ఐదుగురికి అంతర్జాతీయ గోల్డ్ మెడల్స్, మరో నలుగురికి కన్సోలేషన్ అవార్డులు వచ్చాయని తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించిన ఆర్ట్స్ టీచర్ మణివర్మకు ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఉన్నారు.

వివాహిత అదృశ్యం

వడ్డే జ్యోతి(ఫైల్)

పుల్కల్, మార్చి 21: పని కోసం సంగారెడ్డి వెళ్లిన వివాహిత అదృశ్యమైన ఘటన మండలపరిధిలోని ముదిమాణిక్యంలో ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. గ్రామానికి చెందిన వడ్డే జ్యోతి(45) గ్రామానికి చెందిన మరో ముగ్గురితో కలిసి సంగారెడ్డిలో పనికని ఈనెల 15న వెళ్లింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తం డ్రి రాములు బుధవారం సంగారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఆచూకీ తెలిసిన వారు 8712581137 నెంబరుకు ఫోన్ చేయాలని పోలీసులు తెలిపారు.

ప్రిన్సిపాల్ శైలజకు సన్మానం

ప్రిన్సిపాల్ శైలజను ఘనంగా సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది

బొల్లారం, మార్చి 21: మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శైలజకు ఘనంగా సన్మానించారు. గురువారం పాఠశాలలో ఉపాధ్యాయులు వీడ్కోలు ఏర్పాటు చేశారు. ఎస్వీఈఆర్టీకి డిప్యుటేషన్‌పై వెళ్తున్న నేపథ్యంలో ప్రిన్సిపాల్ శైలజకు ఉపాధ్యాయులు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. పాఠశాల ఉన్నతికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకృష్ణ, భార్గవి, లలిత, శశిరేఖ, సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ రాజారావు

'గాంధీ'కి డయాలసిస్ ఎక్విప్‌మెంట్ అందజేత

రామచంద్రాపురం, మార్చి 21: భారతీ నగర్ డివిజన్‌లోని దత్త ఆశ్రమం నుంచి గాంధీ దవాఖానకు గురువారం డయాలసిస్ ఎక్విప్‌మెంట్‌ను అందజేశామని మాత యోగాసెంటర్ ట్రస్ట్ చైర్మన్ జీసీఎం రెడ్డి తెలిపారు. గాంధీ దవాఖానలో డయాలసిస్ ఎక్విప్‌మెంట్‌ను సూపరింటెండెంట్ రాజారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జీసీఎం రెడ్డి మాట్లాడుతూ గణపతి సచ్చిదానంద స్వామిజీ, దత్త విజయానంద తీర్థ స్వామిజీ ఆశీస్సులతో ఎక్విప్‌మెంట్‌ను అందజేశామన్నారు. డయాలసిస్ ఎక్విప్‌మెంట్ ఎంతోమంది పేద రోగులకు ఉపయోగపడుతుందని తెలిపారు.

హుండీ లెక్కింపు

కోహీర్, మార్చి 21: దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉమ్మడి మెదక్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శివరాజు సమక్షంలో గురువారం బడంపేట రాచన్నస్వామి ఆలయ హుండీని లెక్కించారు. భక్తులు స్వామివారికి సమర్పించిన నగదును లెక్కింగా రూ.3.32 లక్షల ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి శివరుద్రప్ప వెల్లడించారు. అంతకుముందు ఆలయ గర్భగుడిలోని శివలింగానికి అభిషేకం, బిల్వార్చన, కుంకుమార్చన, మహా మంగళహారతి నిర్వహించారు. కార్యక్రమంలో శివానంద్, జగదీశ్వర్ స్వామి, విజయ్‌కుమార్, దయానంద్, చంద్రప్ప, శ్రీపాల్ పాల్గొన్నారు.

త్వరలో హౌస్ సొసైటీ ఎన్నికలు

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 21: హైకోర్టు ఆదేశాల మేరకు ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ బండ్లగూడ ఎన్నికలు త్వరలో నిర్వహిస్తామని జిల్లా రెవెన్యూ అధికారి పద్మజా రాణి గురువారం ప్రకటనలో తెలిపారు. ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ బండ్లగూడ ఎన్నికలు ముగిసే వరకు పర్సన్ ఇన్‌చార్జీ ఆధీనంలో ఉన్న పటాన్‌చెరు, అమీన్‌పూర్, రామచంద్రాపురం మండలాల్లోని పట్టా భూములో ఎలాంటి కార్యకలాపాలు చేయవద్దని సూచించారు. భూముల స్వభావాన్ని మార్చవద్దని ప్రజలకు సూచించారు. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

IN THE COURT OF THE HONOURABLE JUNIOR CIVIL JUDGE AT : ZAHEERABAD.
O.S.No. 372 OF 2021

Between:
Smt. Bharathamma ...Petitioner/Plaintiff
AND
Devidas and others
...Respondents/Defendants

PUBLIC NOTICE

As per the order of the Hon'ble Junior Civil Judge Court at Zaheerabad vide in I.A.No. 1706 of 2023 in O.S.No. 372 of 2021, the following person is parties as defendant No. 2.

To

D2: Ashok S/o. Devidas, Aged about 45 years, Occ: Agriculture, R/o. Kamallapally Village, Jharasangam Mandal, Sangareddy District, Telangana State.

Take notice that Petitioner filed the above suit for part